హైదరాబాద్ వార్త



మీ మద్దతు ఎవరికి..?

ప్రజాభిప్రాయ సేకరణకు ప్రతిఒక్కరికీ ఫోన్ కాల్స్

సిఎంగా ఎవరైతే మేలు.. మీసపోర్ట్ ఎవరికి అంటూ ప్రశ్నలు

ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరుంటే బాగుటుంది అంటూ ఆప్షన్లు

వ్యూహాలు, ప్రచార కార్యక్రమాల బాధ్యత కన్సల్టెన్సీల ఇస్తున్న పార్టీలు

టెలికాలర్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ

వారి సూచనల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక, ప్రచార కార్యక్రమాలు



హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతు ఎవరికి ఉందనే విషయం తెలుసుకునేందుకు రాజకీయ పార్టీలు వివిధ పద్ధతుల్లో ప్రయత్నాలు ప్రారంభించాయి. ఫోన్‌కాల్స్, వాయిస్ మెసేజ్‌తోపాటు వాట్సాప్ సందేశాల ద్వారా ఓటర్ల మద్దతు ఎవరివైపు ఉందనే వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. గత వారం రోజుల నుంచి ఇటువంటి సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే నగరంలోని గోషామహాల్ మినహా అన్ని సిట్టింగ్ స్థానాలకు బిఆర్ఎస్ టికెట్లు కేటాయించింది. కాంగ్రెస్, బిజెపిలు తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉన్నాయి. దీంతో అభ్యర్థిత్వాలను ఆశిస్తున్న ఆశావాహులల్లో ఎవరికి ఓటర్ల మద్దతు ఉందనే దానిపై పార్టీల వ్యూహకర్తలు ఈ సందేశాలను పంపించి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థి ఎవరైతే బాగుంటుందనే వివరాలతోపాటు ముఖ్యమంత్రిగా ఎవరికి మద్దతు అనే అంశంపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. దీంతోపాటు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలల్లో ఏపార్టీకి ఓటువేస్తారు అనే దానిని సైతం తెలుసుకుంటున్నారు. ప్రశ్నలకు సమాధానాలను ఆప్షన్స్ ఇచ్చి సమాచారం రాబడుతున్నారు. ఇలా ప్రజల నుంచి వచ్చిన సమాధానాలను క్రోడీకరించుకుని ప్రజాభిప్రాయం ఎవరికి ఉందనే దానిపై ఓఅంచనాకు వచ్చేందుకు ప్రశ్నలు సందిస్తున్నట్ల తెలుస్తుంది.

కన్సల్టెన్సీల సూచనల ఆధారంగా.. ప్రస్తుత ప్రజాప్రతినిధులతోపాటు ఆశావహులు తమ గెలుపుకోసం వ్యవహరించాల్సిన వ్యూహాల కోసం కన్సల్టెన్సీలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికే బరిలో నిలిచిన నాయకులు ఆకన్సల్టెన్సీల సూచనలు, సలహాల మేరకే పనిచేస్తున్నారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియాలో తమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించేందుకు పీఆర్ఓలను, పీఏలను సోషల్‌పోస్ట్ ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటున్నారు. దీంతో నాయకులు పర్యటన వివరాలను నోట్ చేసుకుంటూ వారు షెడ్యూల్ విడుదల చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలు వివరాలతో కూడిన పత్రికా ప్రకటలు విడుదల చేస్తున్నారు.

సోషల్ మీడియాకే అధిక ప్రాధాన్యత.. ఇప్పుడున్న ప్రచారణ సాధనాల్లో సోషల్ మీడియాదే అగ్రతాంబూలం కావడంతో అభ్యర్థులు తాము చేసిన కార్యక్రమాలను ఫేస్‌బుక్ వాట్సప్ ట్విటర్ ద్వారా పోస్ట్ చేసేందుకు బూత్‌లెవల్లో సోషల్‌మీడియా ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటున్నారు. వారు ప్రత్యేకంగా ఫోటోషాప్‌లో డిజైన్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయిస్తున్నారు. ఇలా అప్‌డేట్ చేసేందుకు డివిజన్‌కు ఒకరిని నియమించి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించనున్నందున ఆదిశగా నాయకులు ప్రచార సైన్యాన్ని సిద్ధం చేసుకుంటున్నారు.నేతల సభలు సమవేశాలకు సంబంధించిన ఫోటోలు ప్రసంగాలు వీడియోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. విలేకరుల సమావేశాలు, సభలను ఫేస్‌బుక్, యూట్యూబ్ చానళ్లలో లైవ్‌లు సైతం పెడుతున్నారు.

3వేల విద్యుత్ దీపాలు, 30 ట్రాన్స్‌ఫార్మర్లు

వినాయక మండప పరిసరాల్లో ఏర్పాట్లు

ఖైరతాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: రాజధాని నగరంలోని సచివాలయం సమీపాన వినాయక సాగర్ పరిసరాల్లో 3వేల విద్యుత్ దీపాలు, 30 ట్రాన్స్‌ఫార్మాలు తదితర వంటి వాటితో విద్యుత్ కాంతి వెదజల్లేలా హైమాస్ట్ దీపాలంకరణతో నగర శివారు ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలి వచ్చే భక్తులకు కళ్లు జిగేలుమనిపించేలా ఇటు అధికారులు అటే ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. గణేష్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. గణేష్ నిమజ్జనం కోసం సాగర్ చుట్టూ అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం వివిధ శాఖలైన విద్యుత్, వాటర్‌వర్క్స్ బల్దియా, పోలీస్ విభాగం, ఆర్ అండ్‌బి వంటి శాఖలతో అవసరమైన సిబ్బందిని ఏర్పాట్లు చేసుకునే విదంగా ఆయా శాఖల వారు క్యాంపులను ఏర్పాటు చేయనున్నారు. గణేష్ నిమజ్జనోత్సవాన్ని తొలకించేందుకు వచ్చే లక్షలాది మంది భక్త జనానికి అవసరమైన వారికి హెల్త్ క్యాంపులు, వాటర్ ప్యాకెట్లు, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య క్లీనింగ్, వినాయక నిమజ్జనం వద్ద పోలీసు బందోబస్తు వంటివి కీలకంగా ఆయా శాఖల వారు తగిన జాగ్రత్తలను తీసుకోనున్నారు. పలు స్వచ్ఛంద సేవా సంఘాల వారు అన్నదానం, పులిహోర ప్రసాదం ఏర్పాటుచేయనున్నారు. ప్రధానంగా ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం రోజున మధ్యాహ్నం అనంతరం సాగర తీరంలో గంగావడికి చేరనుంది.

బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి కార్పొరేటర్ దంపతులు

అంబర్‌పేటలో బిజెపికి భారీ షాక్

బిజెపి కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి దంపతులకు గులాబి కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్, చిత్రంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : అంబర్‌పేటలో బిజెపికి భారీ షాక్ తగిలింది. బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా, ఆమె భర్త బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి ఇంఛార్జీ, గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు బి.వెంకటరెడ్డి శుక్రవారం మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వెంకటరెడ్డి దంపతులకు ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ గులాబి కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వా నించారు. పార్టీలో వీరి చేరిక, బిఆర్ ఎస్ ప్రభుత్వ పరిపాలనకు మరింత శక్తిని తీసుకువస్తుందని ఆయన అన్నారు. బిజెపికు రాజీనామా చేసి న అనంతరం బిఆర్ఎస్‌లో చేరినట్లు ఈ సంద ర్భంగా వెంకటరెడ్డి ప్రకటించారు. 'గత 40 ఏళ్లుగా పార్టీకి సేవలందించా. ఆ ఉద్దేశంతోనే అంబర్‌పేట అసెంబ్లీ టికెట్ ఆశించా..కానీ, పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేశారు. ఇన్నేళ్లుగా పార్టీకి సేవ చేస్తున్నా ఇప్పటికీ అవకాశం రాకపోతే ఎలా? కిషన్‌రెడ్డిని కలవడానికి ప్రయత్నిస్తే సమయం ఇవ్వడంలేదు. మీరు పోటీ చేయకుంటే నేను పోటీ చేస్తానని కిషన్‌రెడ్డిని స్పష్టంగా అడిగితే పార్టీ నిర్ణయిస్తుం దని దాటవేశారు" అని వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు జరుగుతున్న సంక్షేమం, అభి వృద్ధి విధానాల పట్ల ఆకర్షితులమయ్యామని, అం బర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రజా సేవ పట్టుదల, అంబర్‌పేట అభివృద్ధికి చేస్తున్న కృషినచ్చి బిఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు ప్రకటించారు.

ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకుంటున్నారు : సిపి సి.వి.ఆనంద్

అలియాబాద్ వినాయక మండపాన్ని సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

చార్మినార్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : ప్రజలు ఎంతో ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పాతబస్తీలోని పలు ప్రాంతాలలో పర్యటించారు.పాతనగరంలోని చార్‌కమాన్‌లో వస్త్రాల వ్యాపారులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం, కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంతో పాటు అలియాబాద్ చౌరస్తాలో నెలకొల్పిన గణేష్ మండపాన్ని పోలీస్ కమిషనర్ సి.వి,ఆనంద్ దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్యతో కలిసి సందర్శించారు.పాతబస్తీలోని గణేష్ మండపాలు వద్ద ఏర్పాట్లను ఆయన స వ్యయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు.దక్షిణ మండలం శాంతి సంక్షేమ సంఘం ప్రతినిధులు టిప్పు సోనీ,సంపత్ తోష్నివాలా,కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంద్రశేఖర్‌రావు (చందు)లక్ష్మారెడ్డి, విశాల్,మధు, సాయి సుమన్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమ్మా.. చనిపోతున్నా!

ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నానని తల్లికి వాట్సాఆప్‌కాల్

ఫిల్మ్‌నగర్‌లో ఘటన.. మిస్సింగ్ కేసుగా నమోదు

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబ సమస్యలు తాళలేక తాను చనిపోతున్నానని తల్లికి వాట్స్‌ఆప్ కాల్ చేసి ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన జి.సతీష్ కుమార్ (42) ఫిల్మ్‌నగర్ రోడ్ నెంబర్ 9లో కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు. ఈ నెల 17న తన తల్లి అనసూయకు వాట్సాప్ కాల్ చేసిన అతను ఇంట్లో వేధింపులు ఎక్కువయ్యాయని, ఆర్థిక ఇబ్బందులు కూడా దీనికి తోడయ్యాయని తాను చనిపోతున్నానని చెప్పాడు. తన కుమారుడు లిఖిత్‌తో పాటు అన్న కుమారుడు వీరేంద్ర చౌదరి బాధ్యతలు తీసుకోవాలని తల్లిని కోరారు. దీంతో ఆందోళనకు గురైన అనసూయ ఈ నెల 20న నగరానికి వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసి పోలీసులు సతీష్ కుమార్ కోసం గాలింపు చేపట్టారు.

లలితానగర్‌లోని శ్రీ విజయగణపతి ఆలయ మండపంలో కూచిపూడి ప్రదర్శనలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి.కెఎన్ఎన్ డైరెక్టర్ బిందు అభినయ్ నేతృత్వంలో నృత్యాంశాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు భవ్య, కీర్తన, వెన్నెల అరంగేట్రం చేశారు

పెన్షనర్లకు బకాయి ఉన్న మూడు కరువు భత్యాలను విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్

ప్రసంగిస్తున్న పాశం యాదగిరి

చిక్కడపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పెన్షనర్లకు బకాయి ఉన్న మూడు కరువు భత్యాన్ని(డిఎ) వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసొసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎం.వి.నర్సింగరావు, అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం అసొసియేషన్ రాష్ట్ర సమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని, జూలై 1వ తేదీ నుంచి నూతన పేస్కేళ్ళు అమలు జరపవలసి ఉందని, వెంటనే రెండవ పిఆర్‌సి నియమించి ఐఆర్ ప్రకటించాలని అన్నారు. పెన్షనర్లందరికి నగదురహిత ఉచిత వైద్య సేవలు అందించాలని, డిఆర్(కరువు భత్యం) బకాయిలు పూర్తిగా చెల్లించాలని, రూ.398 వేతనంతో నియమించబడిన ఉపాధ్యాయుల పెన్షన్‌ను తిరిగి క్రమబద్ధీకరించాలని, పిఆర్‌సి-2020 సూచించిన అన్ని సమస్యలపై ప్రభుత్వ ఆర్డర్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘ అసొసియేట్ అధ్యక్షుడు వీరస్వామి, సీనియర్ ఉపాధ్యక్షుడు వామన్‌రావు దేశ్‌పాండే, ఆర్థిక కార్యదర్శి నర్సయ్య, గౌరవ అధ్యక్షుడు నారాయణరావు, ఉపాధ్యక్షుడు పురుషోత్తమ్, రామ్‌మనోహర్, మల్లయ్య, సలహాదారులు ఇ.నరసింహారెడ్డి, గోనారెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : మంత్రి మల్లారెడ్డి

బోయిన్‌పల్లి విద్యాగణపతి పూజల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: విఘ్నేశ్వరుడిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి రాష్ట్ర కార్మిక సి.హెచ్.మల్లారెడ్డి తెలిపారు. గణేష్ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని బోయిన్‌పల్లి చౌరస్తాలో రణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, రణా ప్రతాప్ యువసేన ప్రతినిధులు రాము గౌడ్,గోపి, అనీల్, టింకూ గౌడ్, రవిందర్ గౌడ్, అరుణ్ యాదవ్, సాయిబాబా యాదవ్, దయానంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : అభివృద్ధిలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లో పర్యటించి 1.21కోట్ల రూపాయల విలువైన 7 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా కుమ్మరి బస్తీలో 10లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అమోఘ హోటల్ వద్ద 6లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్‌లైన్ పనులను, గాయత్రి నగర్‌లో 10లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ లైన్ పనులను, ఎస్ఆర్‌నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద 33లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వాటర్ లైన్ పనులను, బి టైప్ క్వార్టర్స్ వద్ద 23 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వాటర్ లైన్ పనులు అలాగే సీసీ రోడ్డు పనులను, శివబాగ్‌లో 5.50లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుమ్మరి బస్తీలో క్రిందకు వేలాడుతున్న ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని స్థానిక మహిళలు మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే విద్యుత్ తీగలను తొలగించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సరళ, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డీసి జగన్, ఈఈ ఇందిర, వాటర్ వర్క్స్ జిఎం హరిశంకర్, డిఈ మోహన్, ఎలక్ట్రికల్ ఏడిఈ సుధాకర్, స్ట్రీట్‌లైట్ డిఈ కిరణ్మయి, ఏఎంఓహెచ్ భార్గవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, సంతోష , ఉమానాథ్‌గౌడ్, కూతురు నరసింహా, సురేందర్ సింగ్, ప్రవీణ్‌రెడ్డి, లలితా చౌహాన్, లక్ష్మీ, హరిసింగ్, సీనియర్ సిటీజన్ కౌన్సిల్ సభ్యులు సహదేవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పోస్టాఫీస్ సేవలు

ఒయు వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పోస్టాఫీస్ సేవలను గ్రామీణ ప్రాంతం నుంచి నగరాలకు విస్తరించిందని ఒ.యూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. విధినిర్వాహణలో ఉత్తమ ప్రతిభకనబర్చిన పోస్టాఫీస్ ఉద్యోగులకు రీజనల్ లేవల్ ఎక్సలెన్స్ ఆవార్డులను ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో ఉన్నజమై ఉస్మానియా పోస్టాఫీస్ లో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఒ.యూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో భారతీయ తపాల సేవల ఘనత ఎంతో ఉందన్నారు. నమ్మకం అంటేనే పోస్టాఫీస్ సేవలని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన వారికి ఆవార్డులను చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ తెలంగాణ సర్కిల్ కె.ప్రకాష్‌తో కలిసి విసి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సిపీజీ కె.ప్రకాష్ మాట్లాడుతూ దేశంలో ఎన్ని కోరియర్ సర్వీసులు వచ్చినా ఇండియన్ పోస్టు వ్యవస్థకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తాము టెక్నాలజీననీ వాడుకొని ప్రజలకు సేవందిస్తున్నామని చెప్పారు. పోస్టల్ విభాగం అందిస్తున్న విస్తృత సేవలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రజలకు తమ పాస్టల్ సంస్థ ఇంటి నుంచే 160 సేవలను అందిస్తుందన్నారు. ప్రతి పోస్టాఫీస్ ద్వార 250 సేవలను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పోస్టల్ డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్‌డైరెక్టర్ యూ. సాయి పల్లవి, హెచ్ఆర్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డా. పి.విద్యాసాగర్ రెడ్డి, హెడ్‌క్వార్టర్స్ రీజియన్ డిపిఎస్ కె.ఎ.దేవరాజ్ పలువురు పాల్గొన్నారు.

రీజినల్ లేవల్ ఎక్సలెన్స్ ఆవార్డులను అందజేస్తున్న ఒ.యూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, సీపిజీ కె.ప్రకాష్

రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల్లో సత్తా చాటిన ఎస్ఎంపి విద్యార్థులు

రవీంద్రభారతి వేదికపై దుమ్ము దులిపిన విద్యార్థులు

రాష్ట్ర స్థాయి తెలంగాణ డ్యాన్స్ కప్-2023లో రెండో బహుమతి సాధించిన ఎస్ఎంపి మాడల్ ఇంటర్‌నేషనల్ స్కూల్ విద్యార్థులు

నార్సింగి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరంలోని రవీంద్ర భారతి వేదికపై జరిగిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీలలో గండిపేట మండలం హైదర్షాకోట్‌కు చెందిన ఎస్ఎంపి ఇంటర్ నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. విద్యార్థులు తమ అద్భుత నృత్య ప్రదర్శనతో నాలుగు రౌండ్ల కఠినమైన పోటీని ఎదుర్కొని రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అటు కార్యక్రమ నిర్వాహకులు, ఇటు పాఠశాల యాజమాన్యం, అధ్యాపకుల బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఇటు చదువుల్లో.. అటు ఆటలు, పాటలు, నృత్యాలలో సైతం ఎస్ఎంపి పాఠశాల తమ విద్యార్థులను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతుందనేందుకు రాష్ట్రస్థాయి పోటీల్లో వారు కనబర్చిన ప్రతిభనే నిదర్శనం. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ " కేసీఆర్ ఉండగా ప్రతిరోజూ పండగ" అన్న అంశంతో తెలంగాణ డ్యాన్స్‌కప్-2023 పోటీలను రవీంద్రభారతీలో నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆద్యాంతం తమ నృత్య ప్రదర్శనలతో ఆహుతులను ఉర్రూతలూగిస్తూ హోరా హోరీగా సాగిన ఈ పోటీల్లో ఎస్ఎంపి విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎస్.ఎన్.చారి, డాక్టర్ దైవజ్ఞశర్మలు బహుతులు అందజేశారు. పాఠశాల చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థుల బృందంకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు సామాజిక, ఆధ్మాత్మిక, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో సైతం మా విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తూ, వారిలోని ప్రతిభను వెలికి తీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దివ్యారెడ్డి, అధ్యాపకులు పావని, రేణుక, అఖిల్, నృత్య బృందం విద్యార్థులు శ్రీకృష్ణ యాదవ్, కె.సుష్మిత, హరికృప, నిశ్చెల, శ్రేష్ఠ, స్వేచ్ఛ, అనూష, పూజ, గీతాన్షిక, మౌనిక, నేహ, నిహారిక, వర్ష, జహ్నవి పాల్గొన్నారు.

ఖైదీలలో మానసిక చైతన్యం పరివర్తన తీసుకు వచ్చేందుకు కృషి

ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్‌వై.రాజేష్

స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్‌వై.రాజేష్

తార్నాక, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ఖైదీలల్లో మానసిక చైతన్యం.. పరివర్తన తీసుకు వచ్చేందుకు వారితో రకరకాల ఉత్పత్తులను తయారు చేయిస్తున్నామని తెలంగాణా రాష్ట్ర ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ వై.రాజేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ఆద్వర్యంలో మొట్టమొదటిసారిగా శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఖైదీలచే తయారు చేయబడిన కారాగార ఉత్పత్తుల మైనేషన్ ఒవుట్ లెట్‌ను ముఖ్య అతిథులు గా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రిజన్స్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ వై.రాజేష్, ప్రిజన్స్ ఐజీ మురళీ బాబు, డిఐజీ శ్రీనివాస్‌లతో కలిసి స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం అధికారి మురళీ బాబు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో నాణ్యమైన కారాగార ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీవడమే జైళ్ల శాఖ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి జైలు పర్యవేక్షణ అధికారి సంతోష్ కుమార్ రాయ, చంచల్ గూడా పర్యవేక్షణ అధికారి శివకుమార్ గౌడ్, రైల్వే అధికారుల జైలర్లు శ్రీమాన్ రెడ్డి, పరుశురాం. డిప్యూటీ జైలర్ సామంత్ రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

అన్ని పండుగలకు ప్రాధాన్యత

హోంమంత్రి మహమూద్ అలీ

యాకుత్‌పుర, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ఎంతో ప్రాధ్యాన్యత ఇస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.పాతబస్తీ పురానాపూల్ గల్బవీధిలో గల్బవీధి యూత్ అసోసియేషన్,జివైఎ జట్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని శుక్రవారం రాత్రి రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు,మిలాద్-ఉన్-నబీ సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రభుత్వం అన్ని పండులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన తెలియజేశారు.మండపాల నిర్వాహకులు సందీప్ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె.శ్రీ కాంత్, బిఆర్ఎస్ నాయకులు విష్ణుగౌడ్,లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు

పూజలు చేసిన శ్రీరామ సేవా సమాజ్, కంటోన్మెంట్ గణేష్ మండపంలో పూజలు చేస్తున్న శ్రీగణేష్ తదితరులు, కంటోన్మెంట్ గణేష్ మండపపాల్లో పూజలు చేస్తున్న బిజెపి నాయకురాలు సుస్మిత తదితరులు

బేగంబజార్‌లో నెలకొల్పిన మండపంలో గణపతికి పూజలు చేసిన ఇన్‌చార్జ్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్వ్యాస్‌బిలాల్, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్

స్వామివారికి వివిధ పత్రపూజ , గంధం అలంకరణ కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

గణేష్ మండపం వద్ద భక్తులకు అన్న ప్రసాదం వడ్డిస్తున్న కార్పొరేటర్ పన్నాల, నార్సింగి ముప్పా అక్షజ ఇన్ సిగ్నియా కమ్యూనిటీలో గణపతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు

నగరం అగ్ర పూజాధిపతిమయం.. కొనసాగుతున్న వినాయక నవరాత్రులు

బేగంబజార్.. శ్రీరామ సేవ సమాజ్ ఆధ్వర్యంలో గౌలిగూడ నకాష్ గల్లీలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయక ప్రతిమకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నకాష్ సంఘం అధ్యక్షులు మహేష్‌వర్మ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతకంగా భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.

గణేష్ మండపాల్లో పూజలు చేసిన శ్రీగణేష్

అడ్డగుట్ట.. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు ఎస్.జి.ఎఫ్. అధినేత ఎన్.శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీహరి, సందీప్, శ్రావణ్.వెంకట్, సాయి, నాగరాజులు పాల్గొని ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : ప్రకాశ్

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని జిహెచ్ఎంసి బేగంపేట్ సర్కిల్ డిసి శంకరయ్య,జిహెచ్ఎంసి భాగ్యనగర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కె.ప్రకాశ్, బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శంకరయ్యలు తెలిపారు. మారేడ్‌పల్లిలోని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉద్యోగులకు, భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ నర్సింగ్ రావ్, ఎస్.కె.జహింగీర్, యూనియన్ నాయకులు సుధాకర్,పోచాలు, సాయిబాబా పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో పూజలు చేసిన సుస్మిత

కంటోన్మెంట్.. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడ్‌పల్లి రెజిమెంటల్ బజార్, లక్ష్మి నగర్, పికెట్ పరిసర ప్రాంతాల్లో ప్రతిఇష్టించిన గణేష్ మండపాల్లో బిజెపి సీనియర్ నాయకురాలు డాక్టర్ సుస్మిత శంకర్‌రావ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

విఘ్నేశ్వరున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : ఈఓ మహేందర్ గౌడ్

కంటోన్మెంట్.. గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో విఘ్నేశ్వరున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం ఈఓ మహేందర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మి గణపతి హోమం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గుజ నాగేందర్ యాదవ్,కె.నర్సింగ్ రావ్, ఎస్.వేణుగోపాల్ చారి, ప్రధాన అర్చకులు టి.రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఈఓగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ గౌడ్.. మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం ఈఓగా పి.మహేందర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. దేవదాయ శాఖ కమిషనర్ ఉత్వర్వుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించగా, ఇంతకు ముందు అలయ ఈఓగా పనిచేస్తున్న సుధాకర్ నూతన ఈఓకు బాధ్యతలు అప్పగించకుండా సెలవుపై వెల్లడంతో ఈఓ కూర్చీపై చర్చనీయాంశంగా మారింది.

గోషామహల్.. వినాయకనవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బేగంబజార్‌లోని పలుప్రాంతాలల్లో నెలకొల్పిన వినాయక ప్రతిమకు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్వ్యాస్‌బిలాల్ ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా పూలమాల వేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కూకట్‌పల్లి మండపాల వద్ద పూజలు నిర్వహించిన కార్పొరేటర్ జూపల్లి

కూకట్‌పల్లి.. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ, దేవినగర్ వినాయక మండపాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీధర్‌రెడ్డి, యాకయ్య గౌడ్, హరి, కృష్ణ పద్మారావు, శంకర్, దిలీప్, సబవరాజ్, నితిన్ బిహారి, మోహన్ పాల్గొన్నారు.

ఫిల్మ్‌నగర్‌లో వినాయకుని పూజలు..

ఫిల్మ్‌నగర్.. ఫిల్మ్‌నగర్‌లో నవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.శ్యామ్ సుందర్, తన్నీరు రాములు, మాణిక్ చౌదరి, రవి నాయక్, శ్రీనివాస్ నాయుడు, వంశీకృష్ణ, పండు పాల్గొన్నారు.

గణనాధులను దర్శించుకున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం.. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాదులను స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.చిండియార్‌నగర్ కాలనీ, ఎన్ఎఫ్‌సీ కాలనీ, బాబానగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండప నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి,శ్రద్ధల మధ్య సాగుతున్న గణపతి పూజలు

హైదరాబాద్.. నార్సింగి మున్సిపల్ పరిధిలోని ముప్పా అక్షజ ఇన్ సిగ్నియా కమ్యూనిటీలో భక్తి,శ్రద్ధల మధ్య గణపతి పూజలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణలు, ఏకదంతుడి భక్తి గీతాలాపనలతో ముప్పా అక్షజ న్ సిగ్నియా కమ్యూనిటీ ప్రాంతం మారుమ్రోగుతుంది. లంబోదరుడికి నిత్యపూజలు చేస్తున్నారు. చిన్నా,పెద్ద అందరూ భజనలు చేస్తూ, నృత్యాలు చేస్తూ ఆనందపరవశులవుతున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తిరుమల్‌రావ్, సురేష్, గిరాగ్ ఖాత్రి, జార్జ్, మనోహన్, కేదార్, గౌతమ్, తుషార్, కిరణ్, హరికృష్ణ, రామకృష్ణారెడ్డి, సందీప్, సుభద్ర, అనిత, గీత, శిరీష, కోమలి తదితరులు నవరాత్రి వేడుకలను వైభవంగా జరుపుతున్నారు.

వినాయక నిమజ్జనం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి: శ్రీనివాస్

సైఫాబాద్.. వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శద్ధలతో పాల్గొని శాస్త్రోక్తంగా నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిపిఐ నగర నాయకుడు చెట్టుకింద శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం ఊరేగింపులో నిర్వహకులు, యువత మద్యం మత్తులో రికార్డింగ్ డ్యాన్సులు, సినిమా పాటలు, ద్వందార్థలు వచ్చే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, డిజెలు ఉపయోగించరాదని కోరారు. భక్తి పాటలు, శాస్త్రీయ నృత్యాలు, సంగీతం, అధ్యాత్మిక ప్రసంగాలతో వినాయకుని ఊరేగింపులు, నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంఘ విద్రోహ చర్యలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడేవారిపైన పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గాంధీనగర్‌లో భక్తిప్రపత్తులతో గణపతి మండపాలు

చిక్కడపల్లి.. నవరాత్రి ఉత్సవాలలలో భాగంగా గురువారం రాత్రి పృథ్వీ అపార్ట్‌మెంట్స్ రెసిడెంట్స్ అసొసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

సికింద్రాబాద్ బండిమేట్ ప్రాంతంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడు

స్వామివారి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

వైభవోపేతంగా వివిధ పత్రపూజ, గంధం అలంకరణ'

చిక్కడపల్లి.. భక్తులుతిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆర్టిసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 'వివిధ పత్రపూజ, గంధం అలంకరణ' కార్ యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు ఎవిఎస్. రమణమూర్తి, జి.హరిత, ఓ.మోహన్‌రావు, సి.వెంకట గోవిందరావు, సిహెచ్.రాజా శ్రీనివాస్, కె.హనుమంత రావు, డాక్టర్ ఎన్.వెంకటరమణరావు, కె.రాజు, జె.సురేఖ, పి.అరుణశ్రీ, కె.స్వరూప, బి.శివకుమారి, భక్త బృందం సభ్యుడు జి.గజానంద్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పల్లకీసేవ కన్నులపండువగా సాగింది. కాగా 23న వివిధ పత్రపూజ, గంధం అలంకరణ ఉంటుందని, ఉదయం 10 గంటలకు స్రీలచే సామూహిక కుంకుమ పూజలు ఉంటాయి.

కొంపల్లి.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో కొలువుదీరిన గణనాథులను శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవకమిటి సభ్యులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లిలో ఘనంగా

గణేష్ నవరాత్రి ఉత్సవాలు : సన్నీ యాదవ్

వెస్ట్ మారేడ్‌పల్లి బూసరెడ్డిగూడలో జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు చిర్రబోయిన క్రిష్ణ యాదవ్, సీతా సన్నీ యాదవ్‌ల ఆధ్వర ంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా 65 అడుగుల ఎత్తులో ఉన్న గ్రీస్‌తో పూసిన స్థంబంపై ఎక్కి విజయం సాధించిన విజేతలకు 10 గ్రాముల బంగారు నగల బహుమతులను సన్నీ యాదవ్,క్రిష్ణ యాదవ్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేళ తాళాలు, బాజా భజంత్రాలతో గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

పాతబస్తీలో గణేష్ మండపాలను సందర్శించిన కొత్వాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: జంట నగరాలలో గణేష్ ఉత్సవాల సందడి ఊపందుకుంది. మండపాల వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తుల సందడి కూడా పెరిగింది. ఈ క్రమంలోనే మండపాల వద్ద బందోబస్తును కొత్వాల్ ఆనంద్ సహా ఆయా ప్రాంతాల అధికారులు స్వయంగా పరిశీలించసాగారు. గురువారం రాత్రి కమిషనర్ ఆనంద్ దక్షిణ మండల పరిధిలోని పలుచోట్ల గణేష్ మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ వెంట స్థానిక డిసిపి సాయి చైతన్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. హుస్సేని ఆలం, కామాటిపురా, మొగల్‌పురా తదతర ప్రాంతాలలో ఏర్పాటైన మండపాలను సందర్శించిన కమిషనర్ ఈ సందర్భంగా అక్కడి నిర్వాహకులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద కమిషనర్ ఆనంద్, డిసిపి సాయి చైతన్యను నిర్వాహకులు శాలువలతో సత్కరించారు. మండపాలను పరిశీలించిన కమిషనర్ ఈ సందర్భంగా నిర్వాహకులతో పాటు అక్కడ బందోబస్తులో వున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ ఆనంద్ ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి అక్కడ బందోబస్తులో వున్న అధికారులతో మాట్లాడారు.

ఉన్నత విద్యకు దిక్సూచిగా విశ్వవిద్యాలయం

అడెల్ఫీ యూనివర్సిటీ డీన్ డాక్టర్ డెబోరా హంట్

హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల ఉన్నత విద్యకు దూక్సూచిగా తమ యూనివర్సిటీ ఉందని న్యూయార్క్‌చెందిన అడెల్ఫీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అండ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ డెబోరా హంట్ అన్నారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని ఓహోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2023 సంవత్సరానికి భారతీయ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తమ యూనివర్సిటీ అందిస్తున్న కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ డోబోరా హంట్ మాట్లాడుతూ భారతదేశంలో హైదరాబాద్ నగరానికి తమ పరిధిని విస్తరించడం సంతోషంగా ఉందన్నారు. తమ యూనివర్సిటీలో హెల్త్‌కేర్ ఇన్ఫర్మేటిక్, బిజినెస్ ఎనలిటిక్స్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ ప్రోగ్రాంలను అందిస్తున్నట్లు తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డీన్ డోబోరా హంట్, మేరీ అన్నే హైలాండ్

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అలీ మస్కతి,మహ్మద్ మూసాకాశిం,హైదర్ జాఫ్రీ

చార్మినార్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త : పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ అలీ మస్కతి అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ మూసాకాశిం, హైదర్ జాఫ్రీ,ఉమ్మర్‌తో పాటు పలువురు కలిసి కాంగ్రెస్ నాయకులు అలీ మస్కతిని సన్మానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో సంబరాలు నిర్వహించిన మహిళలు

సంబరాలలో పాల్గొన్న మహిళలు

మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 22 ప్రభాతవార్త : ఉప్పర్‌పల్లి చైతన్య విలాస్ కాలనీలో పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మహిళలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి ఎం.వనితరెడ్డి మాట్లాడుతూ మహిళల మూడు దశాబ్దాల ఆకాంక్షను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిజర్వేషన్లు అమలు చేసి నెరవేర్చారన్నారు. మహిళల సంక్షేమం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు రామ తులసీ,సువర్ణ,భార్గవి, వెంకటలక్ష్మీ,అరుంధతి,కనక దుర్గతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మెయింటనెన్స్‌లో భాగంగా గాగిల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం(23-09-2023) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చైతన్యకాలనీ, చర్చిగాగిల్లాపూర్, గాగిల్లాపూర్ ఎక్స్‌రోడ్స్, సర్వే నంబర్ 214లోని కాలనీలు, గ్రీన్‌వుడ్‌విల్లాస్, గాగిల్లాపూర్ గ్రామం, ప్రధాన రహాదారి పరిసరాలు, డ్రీమ్‌వన్‌విల్లాస్, తాండా-1, తాండా-2 తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

పెళ్ళి కూతురికి వడ్డేపల్లి చేయూత

ఫర్జానా బేగంకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న కార్యకర్తలు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో నివాసముంటున్న ఫర్జానా బేగం రెండో కుమార్తె ఆశా బేగం వివాహం కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అందించారు. భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమువతున్న ఫర్జానా బేగం కూతురు పెళ్ళి వచ్చేవారం ఉందని స్థానిక కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న వడ్డేపల్లి రాజేశ్వర రావు పదివేల రూపాయలను స్థానిక కార్యకర్తల ద్వారా ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ నాయకులు కృష్ణ ప్రియ, శంకర్‌రెడ్డి, సంతోష్ గుప్తా పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త: అధికార బలంతో పేద, మధ్యతరగతి ప్రజలకు చెందిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ మండలం కొర్రెములకు చెందిన బాధితులు సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు ప్రభాకర్‌రెడ్డి, శివారెడ్డి, రాజేష్‌లు మాట్లాడుత మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ,ఘటకేసర్ మండలం, కొర్రెముల గ్రామంలో తాము నాలుగు ఎకరాల భూములు తాము కొనుగోలు చేశామని తెలిపారు. తమ భూములను అనుకుని ఉన్న భూములను అధికార పార్టీకి చెంది సిఎంకు కోటరీలో ఉండే ఎమ్మెల్సీ కొనుగోలు చేసి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం అంటూ తమ భూములను సైతం కలుపుకుని ప్రహారీ నిర్మిం చారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో శ్రమించి కొన్న భూములను తిరిగి ఇవ్వాలని ఎమ్మెల్సీని బ్రతిమిలాడినా అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

45రోజుల పాటు భారత భాగ్య సమృద్ధి యజ్ఞం

గోషామహల్, సెప్టెంబర్ 22ప్రభాతవార్త: భాగ్యనగరంలోని సీతారాం బాగ్ శ్రీరామ మందిరంలో 45రోజుల పాటు భారత భాగ్య సమృద్ధి యజ్ఞం నిర్వహిస్తున్నారు. నగర సంకీర్తన కార్యక్రమాన్ని గోషామహల్ నియోజ వర్గ పరిధిలోని జ్ఞాన్‌బాగ్,సీతారాంపేట్‌లోని స్థానిక పెద్దలతో కలిసి యాగ నిర్వాహకులు మేనేజింగ్ ట్రస్టీ లతామా ఫౌండేషన్ మాధవిలత కొంపెల్ల పాల్గొన్నారు.అక్టోబర్ 15 వ తేది నుంచి నంబర్27వ వరకు మహా యజ్ఞాన్ని నిర్వహిస్తామన్నారు.భాగ్యనగరంలోని అత్యంత పురాతన ఆలయాలలో ఒకటిగా పేరుగాంచిన సీతారాం బాగ్,శ్రీరామ దేవస్థాన ప్రాంగణంలో మహా యజ్ఞానికి భారత భాగ్య సమృద్ధి యజ్ఞం పేరుతో జరుపుతున్నట్లు వివరించారు.వారి జీవితంలోని పలు సమస్యల నివారణ కోసం వైదిక ధర్మంలో పేర్కొనబడిన 36రకాల వైదిక విధులు,12రకములైన కళ్యాణాలతో పాటు పలు విధములైన హోమాలు జరుగుతాయన్నారు.హన్‌మాన్ మందిరం నుంచి ప్రారంభమైన నగర సంకీర్తన పాదయాత్ర రూపంలో ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు సీతారాంపేట్ ఆగాపురా నిర్వహించి తిరిగి ఆలయానికి చేరుకుంది.

వినాయకుని ప్రత్యేక పూజలు

పుత్లీబౌలిలో మండపంలో పూజలు చేసిన ఉద్యమ నేత,బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్

అఫ్జల్‌గంజ్.. వినాయక చవితిని పురస్కరించుకుని పుత్లీబౌలిలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుని ప్రత్యేక పూజలను చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలో వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన మండపాలల్లో భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. మండపంలో వినాయకుని ప్రతిమకు ఉద్యమనేత,గోషామహల్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జ్ ఆర్వీమహేందర్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు.బిఆర్ఎస్ నాయకులు కె.శ్రీనివాస్‌గౌడ్,మీసాల క్రాంతి, నరేందర్ యాదవ్,యాదయ్య,ఎస్. ధన్‌రాజ్, బిజెపి నాయకులు వనమాల గోపాల్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా నిర్వాహకులు భజన్ సింగ్, నరేష్‌గౌడ్‌లు శాలువ కప్పి సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు.

వీర శైవలింగాయత్ జంగమ మహేశ్వరులు ఐక్యతను చాటాలి

పసారం శ్రీనివాస్ విజ్ఞప్తి

సైఫాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: బసవేశ్వరుడి కాటాక్షంతో వీర శైవలింగాయత్ జంగమ మహేశ్వరుల సామాజిక వర్గంకు చెందిన వారంతా ఐక్యంగా ఉండాలని అన్ని రంగాలలో రాణించాలని విశ్వలింగాయత్ ట్రస్ అధ్యక్షుడు పసారం శ్రీనివాస పిలపునిచ్చారు. బసవేశ్వరుడి బోధనలు ప్రపంచానికి ఆదర్శమని, ఆయన బోధనలు, అశయాలను ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత లింగాయత్ జంగమలపైన ఉందన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీర శైవలింగాయత్ మహేశ్వరుల వివాహ పరిచయ వేదిక ఈ నెల 24వ తేదీన మలక్‌పేట, ముసారంబాగ్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. గత 18 సంవత్సరాలుగా ఈ వివాహ పరిచయ వేదికను ట్రస్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో నిర్వహిస్తున్నదని చెప్పారు. వీర శైవ లింగాయత్ జంగమ కమ్యూనిటి డాక్టర్లు, ఇంజనీర్లు, పిజి, విదేశీ సంబంధాలను అన్వేషించే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విఎన్ఆర్‌విజెఐఐటిలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

సమావేశంలో డా.నితిన్‌సేట్, డా.జి.విజయకుమారి

నిజాంపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ పరిధిలోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (విఎన్ఆర్‌విజ ెఐఐటీ) కళాశాలలో అడ్వాన్సెస్ ఇన్ కంప్యూటర్ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ పేరుతో రెండు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈకార్యక్రమ

అంతర్గత రిజర్వేషన్లు తప్పనిసరి

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: మహిళా రిజర్వేషన్ బిల్లులో అంతర్గత రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చర్చకు రాని, ఆమోదానికి నోచుకోని మహిళా రిజర్వేషన్‌బిల్లు ఎట్టకేలకు భారత పార్లమెంటులో ప్రవేశపెట్టటం హర్షనీయమే కానీ ఈ బిల్లులో బహుజన, మైనారిటీ వర్గాల మహిళలకు ప్రాతినిధ్యం లేకపోవటం వల్ల సంపన్న వర్గాల మహిలలు తప్ప శ్రామిక వర్గాల మహిళలు చట్టసభలకు ఎన్నిక కాలేరని అన్నారు. ఇప్పటికే వారసత్వ ధనిక, రాజకీయాలకు మాత్రమే మహిళలను పరిమితం చేస్తున్న పరిస్థితులలో స్వతంత్రంగా మహిళలు చట్టసభలలో అడుగుపెట్టలేకపోతున్నారని గుర్తుచేశారు.

జూబ్లీహిల్స్ డివిజన్‌లో పూజలు నిర్వహించిన విజయారెడ్డి

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : వినాయక నవరాత్రులను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ డివిజన్‌లోని బంజారహిల్స్ రోడ్ నెంబర్ 2లో నెలకొల్పిన పలు వినాయక మండపాలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి కార్పరేటర్ స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందారు.

బిజెపితోనే అభివృద్ధి : నాగేశ్వర్ రెడ్డి

అడ్డగుట్టలో నూతన బోర్‌వెల్ పనులను ప్రారంభిస్తున్న బిజెపి నేతలు హంసరాజు, మద్దెర్ల శ్యామ్ సుందర్ తదితరులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: బిజెపి అధికారంలోకి వస్తేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చెందుతాయని బిజెపి సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి ఎస్సీ మోర్చా కన్వీనర్ హంసరాజ్, బిజెపి సీనియర్ నాయకుడు మద్దెర్ల శ్యాం సుందర్‌లు తెలిపారు. శుక్రవారం అడ్డగుట్ట బి -సెక్షన్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిధులతో మంజూరైన పవర్‌బోర్‌వెల్ పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన బిజెపిసీనియర్ నాయకులు మహేందర్, రాజు,గంబీరావ్ పేట్ సాయి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పూజలు

వివేకానంద నగర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి పూజలు నిర్వహిస్తున్న ఓబీసి మోర్చ బిజేపి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకుని వివేకానందనగర్ కాలనీలో శ్రీవివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి ఓబీసీ మోర్చ బిజేపి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, గంగుమళ్ళ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు గంగుమళ్ళ వరప్రసాద్‌లు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తూరం శ్రీనువాస్ రెడ్డి, గంగుమల్ల వరప్రసాద్ గణేష్‌ల నాగేశ్వరరావు, హైటెక్ ప్రసాద్, జంగారెడ్డి, బొంతు హరికృష్ణ, కల్వల ఏడుకొండలు, చెల్లయ్య, సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : ఓ బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. బోరబండ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణవాడి బస్తీలో నివసించే సయ్యద్ రవూఫ్(65) పాన్ షాప్ నిర్వహిస్తున్నాడు. 3వ తరగతి చదువుతున్న ఓ బాలుడుని రావూఫ్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. మూడు రోజుల పాటు బాలుడిని వేధిస్తుండటంతో విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిందుతుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కొంత కాలంగా చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని బస్తీ వాసులు ఆరోపించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేసి అతనిపై పోక్స్ కేసు నమమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

తెలంగాణలో నేడు ట్రావెన్కోర్ దేవాశ్వం బోర్డు శబరిమల సమాచార కేంద్రం ప్రారంభం

హైదరాబాద్ సెప్టెంబరు 22 ప్రభాతవార్త: అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో 23న శనివారం ఉదయం 10 గంటలకు దియా సుస్వాగత్ హోటల్‌లో ట్రావెన్కోర్ దేవాస్వంబోర్డు చైర్మన్, న్యాయవాది ఆనంద్ గోపన్, శబరిమల మాజీ మేల్‌సంతి బ్రహ్మశ్రీ సుదీర్ నంబూద్రి చేతులమీదుగా సమాచార కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బోర్డు కార్యదర్శి, కమిషనర్, చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులు పాల్గొంటారని ట్రస్ట్ ఫౌండర్ తేలు శ్రీనివాస్, అధ్యక్షుడు కనపర్తి విఘ్నేష్ వివరించారు. రాబోయే రోజుల్లో అయ్యప్ప భక్తులకు అన్నిరకాల సేవలు శబరిమలకు సంబంధించిన ప్రతి సమాచారిన్న ఇక్కడ వివరిస్తారన్నారు. కార్యాలయం ప్రారంబోత్సవ రోజున కార్యాలయానికి సంబంధించిన టోల్‌ఫ్రీ నెంబర్ తెలియజేస్తారని, ప్రతి ఒక్క అయ్యప్ప భక్తులుఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి జనగాం శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి రాజేందర్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మనోహరం శ్రీకృష్ణరాయబారం శయనదృశ్య పద్యనాటకం

సత్కారం గ్రహీతలైన శ్రీకృష్ణరాయబారం పద్యనాటక కళాకారులతో అతిథులు

నాంపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని గణేష్ ఉత్సవ కమిటీ నాగార్జున వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ చోడేశ్వర నాట్యమండలి వారిచే శ్రీకృష్ణ రాయబారం శయనదృశ్యం పౌరాణిక పద్యనాటకం మనోహరం జనరంజకంగా ప్రదర్శింపబడింది. ముఖ్యపాత్రల్లో శ్రీకృష్ణుడుగా మల్లాది వెంకటరమణ, ధుర్యోధనుడు సిహెచ్.బాలనాగేశ్వరరావు, అర్జునుడు బి.నారాయణస్వామి తదితరులు వారివారి పాత్రల్లో జీవించి అద్భుతంగా నటించి ఆహూతులకు నేత్రపర్వం కావించారు. నాటక ప్రదర్శనాంతరం ముఖ్యఅతిథులు అసోసియేషన్ కార్యదర్శి జలంధర్‌రెడ్డి, సభ్యులు పి.వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, సంధ్యారాణి, ఓంప్రకాష్, డి.సత్యనారాయణమూర్తి తదితరులు కళాకారులను ఘనంగా సత్కరించి భారతీయ ప్రాచీన రంగస్థల కళలను పోషిస్తూ ముందుకు తీసుకువెళ్తూ రానున్నతరాలకు అందిస్తున్నందుకు ఎంతగానో అభినందించారు.

ఘనంగా రిటైర్డ్ పోలీస్ అధికారుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్డ్ పోలీసు అధికారులు వారి కుటుంబసభ్యులు

హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త: ఏపీ స్పెషల్ పోలీస్, తెలంగాణ స్పెషల్ పోలీస్ విభాగాలల్లో పనిచేసిన రిటైర్డ్ పోలీస్ అధికారుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బంజారాహిల్స్‌రోడ్1 లో నిర్వహించిన ఈకార్యక్రమంలో 1971 నుంచి 1991 వరకు ఐజీలుగా, డిఐజీలుగా కమాండెంట్లు గా పనిచేసి పదవీవిరమణ పొందిన 200మందికి పైగా అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నట్లు రిటైర్డ్ డిఐజీ తోట వెంకట్రావ్ తెలిపారు.ఈసమ్మేళనం సందర్భంగా రిటైర్డ్ అధికారులతో పాటు వారి కుటుంబసభ్యులు ఆటపాటలతో సందడి చేస్తూ ఫోటోలు దిగారు. అనంతరం ప్రతియోటా రిటైర్డ్ ఉద్యోగులంతా ఒకచోట కలవవాలని తీర్మాణించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ డిఐజీలు గోపినాథ్, జేబి మురళి, ఎన్.సుధాకర్, తోట వెంకట్రావ్, కృష్ణమూర్తిరావు, మోకం సింగ్, నాగుర్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌లతోపాటు పలువురు కమాండెంట్లు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం

కెపిహెచ్‌బి కాలనీ పాదయాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కెటిఆర్‌ల సహాయంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతంగా జరిగిందని కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం ఎమ్మెల్యే మాధవరం 40వ రోజు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మహిళలు మంగళ హారతులతో పూలు చల్లుతూ మాధవరం కృష్ణారావుకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సైతం ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్వరమే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారంతో ఇప్పటికే నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చడం జరిగిందన్నారు. పాదయాత్రలో స్థానికులు చిన్న చిన్న సమస్యలు తన దృష్టికి తీసుకొనిరాగా వాటి పరిష్కారం కోసం కావాల్సిన చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లు, గృహలక్ష్మీ పథకాలను అందజేస్తామని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తమను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల ఆందోళనలు వాయిదా

మంత్రితో జెఎసి నేతల చర్చలు సఫలం

మంత్రి టి.హరీష్‌రావుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న జెఎసి నాయకులు

సైఫాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావుతో శుక్రవారం సాయంత్రం జరిగిన చర్చలు సఫలం అయినందున ప్రస్తుతం కొనసాగుతున్న నిరసన ప్రదర్శనలను, అక్టోబరు 10న నిర్వహించతలపెట్టిన మహా ధర్నాను వాయిదా వేయడం జరిగిందని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జెఎసి ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, కమీషనర్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రాన్ని అందజేసి జెఎసి నాయకులు చర్చలు జరిపారు. చర్చల్లో వైద్య విధాన పరిషత్‌ను ప్రభుత్వ సంస్థగా మార్చడానికి అంగీకరించారని, అలాగే త్వరలోనే ఈ సమస్యను పరిష్కారిస్తామని, 317 జివొను అమలు చేయడానికి కావల్సిన సహాయ సహకారాలు అందించి వెంటనే సమస్యను పరిష్కారిస్తామని, కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామని, పదోన్నతులు కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని, 23 డిసిహెచ్ఎస్ పోస్టులను క్రియేట్ చేస్తామని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి నెల, నెలా వేతనాలు చెల్లిస్తామని, 4వ తరగతి ఉద్యోగులకు ఇన్ సర్వీస్ ట్రనింగ్ ఇచ్చి తదుపరి ప్రమోషన్స్ ఇస్తామని మంత్రి అంగీకరించారని జెఎసి నాయకులు తెలిపారు. చర్చల్లో మంత్రితోపాటు జెఎసి నాయకులు డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ రావూఫ్, నల్ల సోమ మల్లన్న, మరియమ్మ, సత్యనారాయణరెడ్డి, ఇందిరాశ్రీలక్ష్మి, మధుసూధన్‌రెడ్డి, ఆదిలక్ష్మి, భూలక్ష్మి, బైరపాక శ్రీనివాస్, పిడుగు రాజేశ్, ఎ.అరుణ్, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి పరీక్షలు

మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 22 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి విలేజ్ బృందావన్ కాలనీలో శు క్రవారం తోకల ఆరోగ్య రథం కార్యక్రమం జరిగింది.ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు జరిపి కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తోకల ఆరోగ్య రథాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డివిజన్ బిజెవైఎం అధ్యక్షులు పాండు యాదవ్,నాయకులు రావుల భాస్కర్, డివిజన్ మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉడత లక్ష్మీ,బిజెపి నాయకులు కె. బాబు,గణేష్ ముదిరాజ్,విజయ్ కుమార్,మజర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that **Smt. RAZIA ROOHI W/o Sri. Mohammed Zakir Hussain** is intending to purchase all that the H.No.6-1/109/P and PTIN No. 1261210812, on Plot No.109/Part (Eastern Part), in Sy.Nos.22/P, 23, 24, 25, & 26, admeasuring 100.00 Sq.Yds. or 83.6 Sq.Mtrs., with a built up area admeasuring 805 Sft. on Ground Floor, 805 Sft. on First Floor, and 805 Sft. on Second Floor, total admeasuring 2415 Sft., situated at Neknampur Village, Gandipet Mandal, Manikonda Municipality, Ranga Reddy District and approached M/s. State Bank of India for availing a Housing Loan.

It is stated that the Original Link Document bearing Sale Deed No.3374/1994, dated 21/04/1994, Regd. at Joint Sub-Registrar of Ranga Reddy is misplaced/lost. A Memo dated 26/12/2016 is also issued by Inspector of Police, Police Station at Langarhouz, Hyderabad.

If any person(s) any right, title, interest or objection in respect of the above property, they may contact the undersigned with relevant documents and objections in writing within Seven days (7 days) from the date of this publication and the Bank shall proceed with the sanction of loan and claim if any made thereafter shall not be entertained.

Sd/- DEVAKAR. P
Advocate
Plot No.180, Road No.4, Trimurthy Colony, Mahendra Hills, Secunderabad-26
Phone No. 040-35771731
Cell: 98490 25380

సీసీ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బేగంపేటలో 2కోట్ల 85లక్షల రూపాయలతో సీసీ రోడ్ల శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట సెప్టెంబరు 22,ప్రభాతవార్త : బేగంపేట లో శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసారు.బేగంపేట లోని వివిధ ప్రాంతాల్లో 2కోట్ల 85లక్షల రూపాయలతో పలు సిసి రోడ్లకు శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ బేగంపేట లో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని పనులను తాను ఎమ్మెల్యేగా వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు.మంత్రి కేటీఆర్ నేతృత్వంలో బేగంపేట లోని వివిధ ప్రాంతాల్లో సీవరేజీ లైన్ల ఏర్పాటు,సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు వివిధ రకాలైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేసినట్లు ఆయన వివరించారు.బేగంపేట లోతట్టు ప్రాంతంగా ఉండటంతో ఇక్కడ డ్రైనేజీ సమస్య అధికంగా ఉంటుందని,దీన్ని కూడా అతి త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తానని మాధవరం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి,బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్,నరేష్,గోవింద్, బంగారి శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మకం

మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి

ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిశేకం చేస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్రమోది మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మకం అని మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి పేర్కొన్నారు. బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోది చిత్రపటానికి తార్నాక చౌరస్తాలో పాలాభిషేకం చేసిన అనంతరం కార్తిక రెడ్డి మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ పట్ల తాము హర్షం వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హాయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్ సభలో ఏరోజు చర్చకు తీసుకురాలేదని ఆమె ఆరోపించారు. దేశంలో రెండు దశాబ్దాలుగా పెండింగ్‌ల్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేయడంలో ప్రదాని మోది కృషి ఎంతో ఉందన్నారు. బీజేపీ మహిళా సాధికారతకు కట్టుబది ఉందని చెప్పడానికి మహిళా బిల్లు ఆమో దమే అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు పోచయ్య యాదవ్, కృష్ణమూర్తి, కనకట్ల హరి, ప్రభుగుప్త, సారంగపాని, వీరన్న, శ్రీనివాస్ చారి, వేణు యాదవ్, హనుమంతు, అనిత, తార్నాక డివిజన్ బిజెపి అధ్యక్షురాలు సత్యవతి, శ్రీదేవి, సుధాలక్ష్మి, చంద్రకళ, ఎద్దు సుబ్బారావు పాల్గొన్నారు.

భవిష్యత్ ఊహాచిత్రం రసరంజని దేవుడు చేసిన బొమ్మ నాటకం

రవీంద్రభారతి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : ఆధునిక సాంకేతికయుగంలో సృష్టికి ప్రతిసృష్టి చేసేస్థాయికి మానవుడు ఎదిగి మనిషి గొంతు, ముఖం, ఆకారాన్ని కృత్రియ మేధస్సు ద్వారా తయారు చేస్తున్న తరుణంలో జుల్స్‌వెర్న్, హెచ్.జి.వెల్స్, యండమూరి వీరేంద్రనాథ్, మల్లాది వెంకటకృష్ణమూర్తి లాంటి చాలామంది తమ నవలల్లో భవిష్యత్తును ఊహించి రచనలుచేసి ప్రశంసలు పొందారు. కానీ ఇలాంటి ఇతివృత్తాంతాన్ని రసరంజని రిపర్టరీ కథాంశంగా దేవుడు చేసిన బొమ్మ అనే నాటకాన్ని 2002లో మొట్టమొదటిసారి ప్రదర్శించి ఎన్నో అవార్డులు, రివార్డులేకాక ఉత్తమర రచన, ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ నటుడు, ఉత్తమ రంగాలంకరణలకు 4 నంది అవార్డులు కైవసం చేసుకుంది. నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకుల పదేపదే కోరిక మేరకు శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నాటకాన్ని నటీనటులు జనరంజకంగా ప్రదర్శించి గొప్ప ఆదరణ, హర్షధ్వానాలతో ప్రశంసలందుకోవడం విశేషం. శ్రీశైలమూర్తి రచన; సురభి నాగరాజు సంగీతం; మోహన్ సేనాపతి దర్శకత్వంలో రూపొందిన ఈ నాటకంలో ప్రధాన పాత్రలను శశిధర్, డా. శ్రీజ, వెంకటరమణమూర్తి, బాచి, కె.కె.రెడ్డి అద్భుతంగా పోషించి విచ్చేసిన అశేష నాటకప్రియుల అభిమానాన్ని చూరగొన్నారు.

నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా బిఆర్ఎస్ నేతకు ఆర్థిక సహాయం

చిక్కడపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత గురుచరణ్‌సింగ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆయనకు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు నేతా శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, కార్తీక్‌యాదవ్, ప్రభాకర్‌చారి, అజ్జు, సాయి తదితరులు పాల్గొన్నారు. గురుచరణ్‌సింగ్ మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి అనుయాయుడిగా, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తిగా పేరుందని అన్నారు. ఫౌండేషన్ ద్వారా ఇంకా ఇతర సహాయ సహకారాలను అందించడానికి ముందుంటుందన్నారు.

బిసి మహిళలపట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షతను వ్యతిరేకిస్తున్నాం

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, పి.సుధాకర్ ముదిరాజ్

హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త: ప్రపంచంలో, దేశంలో ఏకులానికి ఏవర్గానికి ఏమతానికి లేనంతగా దేశంలోని 40కోట్ల జనాభా ఉన్న భారత బిసి మహిళపట్ల కేంద్రం ప్రభుత్వానికి, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఇంత వివక్ష తగదని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్ బిసిభవన్‌లో మహిళా బిల్లు అంశంపై బిసినాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న బషీర్ బాగ్‌లో అన్ని బిసికులాలతో సమావేశమై ఉద్యమ కార్యచరణ ప్రకటించబోతున్నట్లు తెలిపారు. ఏజగణనలో ఉందని రెండు శాతం ఉన్న అగ్రకుల మహిళలకు 29శాతం ప్రాతినిధ్యం వచ్చే ఈనిర్ణయం తీసుకున్నారని, ఏఅగ్రకుల జనగణన ఉందని ఐదుశాతం ఉన్నవారికి 10శాతం ఓబిసి రిజర్వేషన్లు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. ఒవైపు చట్టసభల్లో 18శాతానికి పరిమితమవుతూ కేంద్ర ఉద్యోగాలలో 27శాతం రిజంర్వేషనన్లకు చట్టం ఉన్నా కేవలం నాలుగు శాతం మాత్రమే అవకాశం ఇస్తూ బిసిలను బానిసలుగా బిసి మహిళలను దాసులుగా మార్చే కేంద్ర నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు. కావున బిసిమహిళలు, బిసికులాలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాగుల శ్రీనివాస్ యాదవ్, పి.సుధాకర్ ముదిరాజ్, స్వామిగౌడ్, శ్రీహరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు రైలు ప్రయాణంలో రాయితీ పాస్‌లను పున:రుద్ధరించాలి: ఐఎఫ్‌డబ్ల్యూజే, టిడబ్ల్యూజేఎఫ్

సైఫాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు నిలిపివేసిన రైల్వే రాయితీ పాస్‌లను పున:రుద్ధరించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీలో ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, కార్యదర్శి పులిపలువుల ఆనందం, వర్కింగ్ కమిటి సభ్యుడు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, రైల్వే బోర్డు ఛైర్మన్ జయవర్మసిన్హాకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులకు రైలు ప్రయాణంలో అమలు జరుగుతున్న రాయితీ పథకాన్ని గత మూడు సంవత్సరాల క్రితం కరోనా కారణంగా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని, దీంతో జర్నలి స్టులు వృత్తిపరమైన విధి నిర్వహణలో రైలు ప్రయాణంలో ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రాయితీ పాస్‌లు రద్దు చేయడం సమంజసం కాదన్నారు. ఈ విష యంపై పలు మార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసు కువెళ్ళడం జరిగిందన్నారు. అలాగే వారు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, డా.కె.లక్ష్మణ్‌కు కూడా వినతి పత్రాలను సమర్పించి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్లను నిర్మించడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం: డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

పనులను పరిశీలిస్తున్న బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట

నిధులు కేటాయించిన మంత్రికి సత్కారం

మంత్రి సబితా ఇంద్రారెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్‌చిత్రా లేఔట్ కాలనీలో బిటి రోడ్ల కొరకు రూ.90లక్షలు, డివైడర్ మీద గ్రిల్ పనుల కోసం రూ.11 లక్షలు, పార్కు సుందరికరణకు రూ.8 లక్షలు, ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కాలనీవాసులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కాలనీలో అభివృద్ధి పనులు కోసం నిధులు కేటాయించడం పట్ల కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, కాలనీ గౌరవ అధ్యక్షులు రేగట్టే సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి,మర్రి సత్యనారాయణరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాఘవరెడ్డి, ఎర్రం శ్రీనివాస్, కిషోర్‌రెడ్డి, శరత్, రామచందర్‌రావు, నాగేంద్రయ్య, దివాకర్ రావు, నర్సింగరావు, సత్యనారాయణ, అంజయ్య పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ : అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్తి

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్తి, ఎసిపి నరేష్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల నుంచే ఎన్నికల సామాగ్రి పంపిణీ, సేకరణ చేస్తున్నామని జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్తి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మల్కాజిగిరి ఎసిపి పి.నరేష్‌రెడ్డి, సిఐ ఆర్.గోవిందరెడ్డి, తహసీల్దార్ వెంకటనరసింహారెడ్డి, డిప్యూటి కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులతో కలిసి కళాశాలలో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి భద్రపరించేందుకు ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడి నుంచే పోలింగ్ యంత్రాలు తరలింపు, సేకరణ చేస్తామని తెలిపారు. ఎన్నికల కోసం ఉప్పల్ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో పోలింగ్ యంత్రాలు భద్రరించే గదులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంగూడలో మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమం



మట్టిని సేకరిస్తున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, దడిగ శంకర్, జంగారెడ్డిలు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గుర్రంగూడలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ దడిగ శంకర్, సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి తదితరులతో కలిసి మట్టిని సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మట్టిని సేకరించి ఆ మట్టితో దేశ రాజధానిలో అమర వీరుల స్మారక స్తూపం, అమృతవనాన్ని నిర్మిస్తారని వివరించారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్‌లోని డివిజన్ల నుండి మట్టిని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌చారి, జనార్ధన్‌రెడ్డి, నాగేశ్, హేమంత్‌రెడ్డి, జంగాచారి, రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతన్నామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని శాలివాహననగర్, ఎస్‌బిహెచ్ కాలనీలలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షపు నీరు రోడ్డు నిలుస్తుండడంతో ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు తెలియజేయడంతో ఈ ప్రాంతంగా రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల మాణిక్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తోట శ్యాం తదితరులు

మలక్‌పేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ఉత్సవాలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని ప్రొఫెసర్ జయశంకర్ సార్ అసోసియేషన్ మలక్‌పేట హైదరాబాద్ వ్యవస్థాపకఅధ్యక్షుడు తోట శ్యాం పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట అయోధ్య నగర్‌లో ఆయోధ్య వాసనేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కుకుట్లపల్లి రవి, వేణు, జగన్, మహేష్, తేజ, రాజు, అయ్యన్న, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ శివారు కాలనీలకు మంచినీటి సౌకర్యం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని శివారు కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం అవసరమైన ప్రణాళిక రూపొందిస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. అదనపు మంచినీటి పైప్‌లైన్స్ ఎర్పాటు గురించి జలమండలి అధికారులతో శుక్రవారం ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62 కిలోమీటర్ల నూతన వాటర్ పైప్‌లైన్స్ మంజూరు కాగా మరో 19 కిలోమీటర్లు అదనంగా వాటర్ లైన్స్ మంజూరు చేస్తే శివారు ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. నూతన యూజీడి లైన్స్ మంజూరు చేయాలని కోరారు. నూతన యూజీడి లైన్స్ కోసం జలమండలి చైర్మన్ దానకిషోర్ దాదాపు రూ.16 కోట్లు మంజూరి చేశారన్నారని, పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. దానకిశోర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ సర్కిల్ జలమండలి మేనేజర్ బలరాంరాజును కలిసి 19 కిలోమీటర్ల మేర నూతన పైప్‌లైన్స్ పనుల కోసం టెండర్లు వేయడం జరిగిందని తెలిపారు. ప్రతిఒక్క ఇంటికి మంచినీరు అందించడమే తమ లక్ష్యం అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు.

బాలాపూర్ గణపయ్యకు సాయిబాబా పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ పూజలు

పీఠాధిపతికి బాలాపూర్ గణేష్ లడ్డూ ప్రసాదాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: నవరాత్రి ఉత్సవాలు, లడ్డూ వేలాల్లో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేషునికి ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన మీర్‌పేట్ శ్రీ ద్వారకామాయి సాయిబాబాపీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాపూర్‌కు విచ్చేసి గణేష్ మండపాన్ని సందర్శించిన స్వామీజీకి ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వాడాల కోటేశ్వరశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం స్వామీజీ పూజలు చేశారు. ఆ తర్వాత స్వామీజీకి ప్రత్యేక లడ్డూ ప్రసాదాన్ని అందజేసిన నిర్వాహకులు ఆయనకు పాదపూజ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ, సాయిలలిత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

మలక్‌పేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరంలోని వివిధ కళాశాలలో జూనియర్ ఇంటర్మీడియట్ గ్రూప్‌లో 440 కంటే పైగా మార్కులు, బైపిసిలో 410కంటే పైగా, ఎంఇసిలో 450మార్కులు, సిఇసిలో 450 కంటే పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మూసారాంబాగ్‌లోని ప్రముఖ విద్యా సంస్థ మాస్టర్‌మైండ్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలతోపాటు నగదు బహుమతిని అందించే కార్యక్రమాన్ని ఆదివారం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జోనల్ అడ్మిన్ ఇంఛార్జి ఎస్.వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే విద్యార్థులు వారి గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, కళాశాల ఐడి కార్డు), జూనియర్ ఇంటర్ పరీక్షల్లో సాధించిన మార్కుల జాబితాను తీసుకురావాలని కోరారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు ఉచిత రిజిస్ట్రేషన్‌కోసం ఫోన్ నెంబర్లు 9246747481, 9248724435లలో సంప్రదించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి : అరుణ

సైదాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని ఎస్‌బిహెచ్ జిఎ 2 కాలనీలో నూతన సిసి రోడ్డును, ధ్వంసమైన మ్యాన్‌హోల్స్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మురళి, వెంకట్‌రావు, రాములు, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణేషుడిని దర్శించిన శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ప్రఖ్యాత బాలాపూర్ గణేష్ మండపాన్ని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మండపంలో కొలువు దీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు డిసిపిని సన్మానించి ప్రత్యేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. శంకర్‌రెడ్డి పూజలు బాలాపూర్ గణేషునికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా గణేష్ మండపాన్ని సందర్శించిన ఆయన వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల తర్వాత నిర్వాహకులు ఆయనను సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

సబితారెడ్డి వల్లే వాటర్ బిల్లుల్లో ఏరియర్స్ మాఫీ: బొక్క రాజేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డివల్లే మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మెట్రో వాటర్ వినియోగదారులకు ఏరియర్స్ మాఫీ అయ్యాయని 41వ డివిజన్ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రజల తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మున్సిపాలిటీ అండర్‌లో ఉన్న వాటర్ సప్లై 2021 ఏప్రిల్‌నుండి జలమండలి పరిధిలోకి వచ్చిందనీ అయితే జల మండలి అధికారులు ఏరియర్స్ ఛార్జీల కింద వినియోగదారులకు రూ.1500 చొప్పున చెల్లించాలని బిల్లులు వేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాను మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆమె జల మండలి అధికారులతో మాట్లాడి ఏరియర్స్‌ను మాఫీ చేయించగా 5721 మంది గృహ వినియోగదారులకు రూ.92,85,540లు మాఫీ జరిగిందని తెలిపారు. ఈ మేరకు ప్రజల తరపున మంత్రికి, జలమండలి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన

సరూర్‌నగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నెల 11 నుండి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు సంఘీభావం తెలిపిన సిఐటియు నాయకులు వారికి మద్దతుగా బాలాపూర్ చౌరస్తాలో, ఎమ్వార్వో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించిన అనంతరం ఎమ్మార్వో మాధవీరెడ్డికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి, జిల్లా నాయకులు ఎరుపుల నర్సింహ, ఆలేటి ఎల్లయ్య, కెవిపిఎస్ నాయకులు భీమనపల్లి కనకయ్య, లక్ష్మణ్, గంగా సుకన్య, రేణుక, నీలమణి, గౌరి, సత్తమ్మ, జానకమ్మ, సరిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం : బేతి

లబ్దిదారులకు చెక్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు కృష్ణాచారికి రూ.లక్షన్నర, నూర్‌బాషాకు రూ.59వేలు, కవితకు రూ.56వేలు, సుమలతకు రూ.26 వేలు, ప్రతిభకు రూ.16 వేల చెక్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు జె.వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్‌రడెడ్డి, గుడి మధుసూధన్‌రెడ్డి, వేముల చిన్న, కొంగల శ్రీధర్, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా మదన్‌బాబు

సైదాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: హైద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా మలక్‌పేట నియోజకవర్గానికి చెందిన ఆమిందాల మదన్ బాబు నియమితులయ్యారు. హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సమీర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మదన్‌బాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానం చేపట్టే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

ఆయుష్మాన్ భారత్‌తో పేదల ఆరోగ్య పరిరక్షణ

ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేస్తున్న సురేందర్‌రెడ్డి

సైదాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: పేద ప్రజల ఆరోగ్యసంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. సైదాబాద్‌లో ఆయుష్మాన్ భారత్ కార్డులను స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడి జన్మదిన సేవా పక్షంలో భాగంగా ఈ నెల 22వ తేది నుండి 27వ తేది వరకు అన్ని డివిజన్లు, బస్తీలలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.సుభాష్‌చందర్జీ, రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులు పరిశీలన : ఐలయ్య

అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఐలయ్య తదితరులు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ఇందిరమ్మ కాలనీ నుండి లక్ష్మీ నగర్ కాలనీ వెళ్లే రోడ్డు మధ్యలో అండర్ డ్రైనేజీ వాటర్ వెళ్లడంతో రోడ్డు గుంతలమయంగా మారడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని 22వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్యకు తెలియజేసారు. వెంటనే స్పందించిన ఐలయ్య చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డికి తెలియజేసి వారి సహాయసహకారాలతో అండర్‌డ్రైనేజీ పనులు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తీసుకువస్తే వాటి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు పనులు : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ తదితరులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్రకాలనీలో రూ. 30లక్షలతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి కాలనీలలో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లొక్యా, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, గఫుర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడికి నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల పూజలు

గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : వనస్థలిపురం సామానగర్‌లో నెలకొల్పిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడల రాజు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు ఆ గణనాథుని దయవలన అందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ రమేష్, ఎస్ శంకరయ్య, ఏ.రమేష్, ఆర్.రవీందర్, వి నరసింహ, ఏ అశోక్, భాస్కర్, మధు, జి.సత్యనారాయణ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలవద్ద లక్ష్మారెడ్డి పూజలు

వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని పలు వినాయక మండపాల వద్ద శుక్రవారం ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పూజలు నిర్వహించారు. ఉప్పల్ భరత్‌నగర్‌లో బిఆర్ఎస్ నేత పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివపుత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయక మండపంవద్ద అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితోపాటు, బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, కె.ప్రదీప్‌రెడ్డి, అన్య బాలకృష్ణ,పోగుల దయాకర్‌రెడ్డి, మేకల మధుసూధన్‌రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. వినాయక ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్నదానం నిర్వహించిన పిల్లి నాగరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు పిల్లి నాగరాజు, మన్వీత్, సాయినాథ్‌గౌడ్, బింగి భరత్‌గౌడ్, మించ కృష్ణ, బట్కిరి సంజీవ, జనార్ధన్, మంగ హరికృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి : హరిగౌడ్

సైదాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: పండుగలను ప్రశాంత వాతావరణంలో భక్తిభావంతో జరుపుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ అన్నారు. పలు గణనాథుడి మండపాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిగౌడ్ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ వినాయక నిమజ్జన సమయం లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

సమస్యను పరిశీలిస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పర్యటించారు. మోహన్‌నగర్ కాలనీ రోడ్‌నెంబర్ 1లో డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం జలమండలి అధికారులు ఏఈ రామకృష్ణా రెడ్డి, ఆరిఫ్‌ని పిలిపించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. అందుకు స్పందించిన అధికారులు త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్‌రెడ్డి, అనిల్‌కుమార్, మదు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనంకోసం తాత్కాలికంగా నీటి కొలను : డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

గణనాథులను నిమజ్జనం చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నగరంలో పలో చోట్ల తాత్కాలిక నీటి కొలనులను ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాదుడిని టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డితో కలిసి సితాఫల్ మండిలోని తాత్కాలిక కొలనులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణం కాపాడుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాత్కాలిక కొలనులను ఏర్పాటు చేసిందన్నారు. రానున్న బతుకమ్మ, దసరా పండుగలకు ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లను చేయనున్నట్లు తెలిపారు.

ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం

నూతన పాలక మండలి సభ్యులతో మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు

సైదాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలక మండలి సభ్యులుగా జూపల్లి ప్రవీణ్, నమేపల్లి నాగేశ్వరరావు, అర్ధ వెంకట్‌రెడ్డి, సన్నిది నవీన్‌రెడ్డి, చింతల శ్రీధర్, మూర్గం అనిల్ కుమార్,